ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnol,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 01 సంచిక -274 పేజీలు - 08 వెల - 06/- ఆదివారం 5 జనవరి 2025

# నేవీ విన్యాసాలు అద్భుతంగా

**విశాఖకు త్వరలోనే మెట్రో రైలు రాబోతోంది: సీఎం చంద్రబాబు**

**విశాఖలో నేవీ డే వేడుకలు చీఫ్ గెస్టుగా హాజరైన సీఎం చంద్రబాబు**

**విశాఖ ఏపీకి ఆర్థిక రాజధాని అని వ్యాఖ్యలు**

**నేవీ విన్యాసాలు అద్భుతంగా ఉన్నాయని కితాబు**



విశాఖపట్నం: జనవరి 4. (రిపబ్లిక్ న్యూస్): విశాఖపట్నంలో నేడు నిర్వహించిన నేవీ డే వేడుకలకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, విశాఖ నగరం ఏపీకి ఆర్థిక రాజధాని అని పేర్కొన్నారు. విశాఖకు త్వరలోనే మెట్రో రైలు రాబోతోందని వెల్లడించారు. విశాఖపట్నం నగరం ప్రశాంతతకు మరోపేరు అని అభివర్ణించారు. విశాఖ నగరాన్ని టెక్నాలజీ హబ్ గా మార్చేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలిపారు. మిగతాది 2లో...



# ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను పట్టించుకోని కాంగ్రెస్

- గ్రామాల నుంచి పట్టణలకు
- పెరిగిన వలసలు
- గ్రామాలకు, పట్టణాలకు మధ్య
- గ్యాప్ పెరుగుతూనే ఉంది
- గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ప్రధాని మోడీ




న్యూఢిల్లీ,,జనవరి 4. (రిపబ్లిక్ న్యూస్): వెనకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను గత ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోలేదని ప్రధాని మోడీ విమర్శించారు. దాంతో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు పెరిగాయన్నారు. ఫలితంగా పట్టణాల్లోనూ పేదరికం పెరిగిపోయిందన్నారు. సమాజంలో ఎన్నో మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య గ్యాప్ పెరుగుతూనే ఉందని ప్రధాని నరేంద్ర మోడీ ఆవేదన వ్యక్తం చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని నరేంద్ర మోడీ వెల్లడించారు. సమాజ సాధికారతే లక్ష్యంగా తమ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలే గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయని చెప్పుకొచ్చారు.

మిగతా 2లో

# పోలవరం ప్రాజెక్ట్ ముంపుపై అధ్యయనం

- ఐఐటీ బృందంతో అధ్యయనానికి రేవంత్ రెడ్డి ఆదేశాలు
- నెల రోజుల్లో నివేదిక సిద్ధం చేయాలని ఆదేశం
- సమన్వయం కోసం ప్రత్యేక అధికారిని నియమించాలన్న రేవంత్ రెడ్డి
- భద్రాచలం ఆలయానికి ముప్పు ఏర్పడే అవకాశాలపై అధ్యయనం





2లో

# రాజకీయాలకు దూరంగా ఉండండి

**ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం లాంఛనంగా ప్రారంభించిన మంత్రి లోకేశ్**

**విద్యాశాఖలో నేను తీసుకున్న మొదటి నిర్ణయం ఇదే: మంత్రి నారా లోకేశ్**

**విజయవాడ పాయకాపురం కాలేజీలో పథకం ప్రారంభించిన నారా లోకేశ్**



విజయవాడ,జనవరి 4. (రిపబ్లిక్ న్యూస్): విద్యార్థులు రాజకీయాలకు దూరంగా ఉండాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. కెరీర్ లక్ష్యంగా ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఏపీలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. విజయవాడ పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం కళాశాలలో కెమిస్ట్రీ, ఫిజిక్స్ ల్యాబ్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్, ఎంపీ శివనాథ్, బొండా ఉమ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో లోకేశ్ మాట్లాడారు. బాగా చదువుకుంటే మంచి ఉద్యోగం వస్తుందని.. మంచి ఉద్యోగం వస్తే మీ కుటుంబాన్ని బాగా చూసుకోవచ్చని చెప్పారు. మిగతాది 2లో...

# పోలవరం ఉత్తరాంధ్ర, సీమలకు వరం

**బనకచర్లతో రాయలసీమ ఇరిగేషన్‌కు గుండెకాయ**

**పట్టిసీమతో సాగునీటి సమస్యల పరిష్కారం**

**ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి**



విజయవాడ,జనవరి 4. (రిపబ్లిక్ న్యూస్): పోలవరం అంటే రాయలసీమకు, ఉత్తరాంధ్రకు, ఈ రాష్ట్ర రైతాంగానికి వరం అని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. బనకచర్ల ప్రాజెక్టు రాయలసీమ ఇరిగేషన్‌కు గుండెకాయ లాంటిదని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు అండగా ఉండాలని సీఎం చంద్రబాబు చెప్పారని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. శనివారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడారు. 'పోలవరం అంటే ఒక జిల్లాకు సంబంధించిన ప్రాజెక్టు కాదు. పట్టిసీమ ప్రాజెక్టు కట్టకముందు రాయలసీమలోమిగతాది 2లో...

# చంద్రబాబు గారూ, ఇంతకన్నా మోసం ఏమైనా ఉంటుందా?

**'ఎక్స్' వేదికగా కూటమి ప్రభుత్వాన్ని నిలదీసిన మాజీ సీఎం జగన్**

- ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలపై ఇంతటి
- బరితెగింపా? అంటూ మండిపాటు
- మేనిఫెస్టోపై ఇంతటి తేలిక తనమా?
- అంటూ జగన్ ఆగ్రహం
- 'తల్లికి వందనం' పథకాన్ని ఎప్పుడు
- అమలు చేస్తారో చెప్పాలన్న వైసీపీ అధినేత

విజయవాడ,జనవరి 4. (రిపబ్లిక్ న్యూస్): సీఎం చంద్రబాబు నాయుడుపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా మరోసారి విమర్శలు గుప్పించారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలపై ఇంతటి బరితెగింపా? మేనిఫెస్టోపై ఇంతటి తేలిక తనమా? ప్రజలకు ఇచ్చిన మాటను అమలు చేయకుండా టేక్ ఇట్ గ్రాంటెడ్‌గా తీసుకుంటారా? లక్షలమంది తల్లులకు, పిల్లలకు, రైతులకు ఇంతటి ద్రోహం తలపెడతారా? అంటూ జగన్ ట్వీట్ చేశారు.



# సినీ పరిశ్రమకు రాజకీయ రంగులొద్దు

**: గేమ్ చేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పవన్ కళ్యాణ్**

రామ్ చరణ్, కియారా జంటగా గేమ్ చేంజర్

స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో భారీ చిత్రం

రాజమండ్రిలో ఘనంగా ప్రీ రిలీజ్ ఈవెంట్



8లో

# చంద్రబాబు గారూ, ఇంతకన్నా మోసం ఏమైనా ఉంటుందా?

**(మొదటి పేజీ తరువాయి)**
"అధికారంలోకి వస్తే 'తల్లికి వందనం' అని, ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ ఏడాదికి రూ.15వేలు చొప్పున ఇస్తామన్నారు. అధికారంలోకి రాగానే అంతకుముందు మేం ఇస్తున్న 'అమ్మ ఒడి' పథకాన్ని సైతం ఆపేశారు. వరుసగా కేబినెట్ సమావేశాలు జరుగుతున్నాయి కానీ, తల్లికి వందనం పథకాన్ని ఎప్పుడు అమలు చేస్తారో నిర్దిష్టంగా చెప్పలేదు. తీరా ఈ ఏడాదికి ఇవ్వమని కేబినెట్లో తేల్చిచెప్పేశారు. ఇంతకన్నా మోసం ఏమైనా ఉంటుందా? ఇంతకన్నా పచ్చి దగా ఏమైనా ఉంటుందా? చంద్రబాబుగారూ... ఎన్నికల వేళ మీరు, మీ కూటమి నాయకులు రాష్ట్రంలోని ప్రతిచోటా 'తల్లికి వందనం'పై చేసిన ప్రచారం అంతా ఇంతాకాదు. ఇంటింటికీ తిరిగి కనిపించిన ప్రతి పిల్లాడినీ పట్టుకుని నీకు రూ.15వేలు, నీకు రూ.15వేలు, నీకు రూ.15వేలు అన్నారు. ఇద్దరుంటే రూ.30వేలు ఇస్తామని, అదే ముగ్గురు ఉంటే రూ.45వేలు ఇస్తామన్నారు. నలుగురు ఉంటే రూ.60వేలు అన్నారు. ప్రజలకు మీరుచేసిన వాగ్దానం, మీరు చెప్పిన మాటలు ఆడియో, వీడియోల రూపంలో సాక్ష్యాధారాలుగా ప్రతిఒక్కరి సెల్‌ఫోన్‌లో ఉన్నాయి. వైసీపీ హయాంలో 44.48 లక్షల మంది తల్లులకు, దాదాపు 84 లక్షల మంది పిల్లలకు, రూ.26,067 కోట్లను మేము అందించి, అత్యంత విజయవంతంగా అమలుచేసిన అమ్మ ఒడిని ఆపేసినా, మీరు ఇస్తామన్న పథకం వస్తుందేమోనని బడికి వెళ్లే ఆ పిల్లలు, వారి తల్లులు ఈ 7-8నెలలుగా ఎదురుచూస్తూనే ఉన్నారు. చివరకు వారి ఆశలపై నీళ్లు జల్లి, ఈ ఏడాది ఇవ్వమని నిస్సిగ్గుగా చెప్తున్నారు. ప్రజలకు ఒక మాట ఇచ్చి, దాన్ని నమ్మించి, వారి ద్వారా అధికారాన్ని తీసుకుని, ఇప్పుడు ఇవ్వలేమంటూ ఎలాంటి సంకోచంలేకుండా చెప్తున్నారు. మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేయడం, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కడం మీకు అలవాటుగా మారిపోయింది.

ఇక 'రైతు భరోసా' తీరు కూడా అలానే ఉంది. ఈ ఏడాది ఖరీఫ్, రబీ రెండు సీజన్లు అయిపోతున్నా ఇవ్వకుండా గడిపేశారు. అదిగో, ఇదిగో అంటూ లీకులు ఇస్తున్నారు కాని, ఇప్పటివరకూ రైతులకు పెట్టుబడి సహాయం కింద ఒక్కపైసా ఇవ్వలేదు. అధికారంలోకి వచ్చిన ఆ ఏడాదే 2019 అక్టోబరులో ప్రారంభమై, అప్పటినుంచి క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం రూ.13,500 చొప్పున 53.58 లక్షల రైతుల చేతిలో, రూ.34,378కోట్లు మేము పెట్టాం. కేంద్రం ఇచ్చేది కాకుండా మీరు ఏడాదికి రూ.20వేలు ఇస్తామన్నారు. ఇప్పుడు ఖరీఫ్ అయిపోయిందీ, రబీకూడా అయిపోయింది. ఒక్కపైసా ఇవ్వలేదు. ఇన్ని కేబినెట్ మీటింగ్‌లు పెట్టుకున్నా%ొ% ఎప్పుడు ఇస్తారో చెప్పడంలేదు. ఇది రైతులను నిలువెల్లా మోసం చేయడం కాదా? రైతులకు పెట్టుబడి సహాయం లేదు, కనీస మద్దతు ధరా అందడంలేదు. ఉన్న ఉచిత పంటలబీమాను రద్దుచేశారు. ఆర్బీకేలను నిర్వీర్యం చేశారు. సంక్షోభంలో ఎవరైనా రైతులు దురదృష్టవశాత్తూ ఆత్మహత్య చేసుకుంటే కనీసం ఆ కుటుంబాలకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందడంలేదుకదా, కనీసం పరామర్శకు కూడా నోచుకోవడం లేదు.

ప్రతి పిల్లాడికి రూ.15వేలు చొప్పున ఎంతమంది పిల్లలు ఉంటే, అంతమందికీ అన్న తల్లికి వందనం అయినా మోసమే, రైతులకు పెట్టుబడి సాయంగా రూ.20వేలు ఇస్తామన్నదీ మోసమే, 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకూ రూ.18వేలు అయినా మోసమే, నిరుద్యోగభృతి కింద ప్రతి పిల్లాడికీ రూ.36వేలు అయినా మోసమే. 50 సంవత్సరాలు నిండిన ప్రతి అక్కకూ రూ.48వేలు అయినా మోసమే, ఇంటింటికీ సేవలు అందిస్తూ మంచికి అర్థం చెప్పిన వాలంటీర్లకూ మీరు చేసింది మోసమే. ఈ మోసాలు అన్నింటికీ తోడు, మీ పాలనలో ప్రజలపై ఛార్జీలతో బాదుడే బాదుడు కనిపిస్తోంది. ప్రతి అడుగులోనూ స్కాంలే. ఇసుకను వదలడంలేదు, మద్యాన్ని వదలడంలేదు.

చంద్రబాబుగారూ... రోజులు గడుస్తున్నకొద్దీ, మీరు చేస్తున్న మోసాలు ఒక్కొక్కటీ బయటకు వస్తూనే ఉన్నాయి. ఇవి ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీస్తున్నాయి. ఒక బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి, వారి గొంతుకై నిలుస్తుంది. ప్రజలకు మీరు ఇచ్చిన వాగ్దానాల అమలుకోసం వారి తరఫున నిలబడుతుంది" అని జగన్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

# పోలవరం ప్రాజెక్ట్ ముంపుపై అధ్యయనం

**● ఐఐటీ బృందంతో అధ్యయనానికి రేవంత్ రెడ్డి ఆదేశాలు**

**జనవరి 4. (రిపబ్లిక్ న్యూస్):**
ఆంధ్రప్రదేశ్‌లో నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు కారణంగా తెలంగాణ మీద పడే ప్రభావాన్ని అధ్యయనం చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఐఐటీ హైదరాబాద్ బృందంతో అధ్యయనం చేయించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.నెల రోజుల్లో దీనికి సంబంధించి సమగ్ర నివేదిక సిద్ధం చేయాలన్నారు. ఐఐటీ హైదరాబాద్ బృందంతో సమన్వయం చేసుకోవడానికి ప్రత్యేక అధికారిని నియమించాలని సీఎం ఆదేశించారు.పోలవరం ప్రాజెక్టు వల్ల భద్రాచలం ఆలయానికి ముప్పు ఏర్పడే అవకాశాలపై ఐఐటీ హైదరాబాద్ బృందం అధ్యయనం చేయనుంది. 2022లో 27 లక్షల క్యూసెక్కుల వరద వచ్చిన సమయంలో భద్రాచలం వద్ద ముంపునకు గురైనట్లు అధికారులు... ముఖ్యమంత్రికి వివరించారు. అలాగే ఏపీ ప్రభుత్వం చేపట్టిన గోదావరి-బనకచర్ల మెగా ప్రాజెక్టు అంశాన్ని కూడా అధికారులు... సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. వరద జలాల ఆధారంగా నిర్మించనున్న ఈ ప్రాజెక్టుకు ఇంకా ఎలాంటి అనుమతులు లేవన్నారు. తెలంగాణ అభ్యంతరాలను ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి చెప్పాలని సీఎం సూచించారు.

# ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను పట్టించుకోని కాంగ్రెస్

**(మొదటి పేజీ తరువాయి)**
ఇక, మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ సర్కార్ కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేసేందుకు సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరం. ఇక, కరోనా సమయంలో భారత్‌లోని మారుమూల గ్రామల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకున్నామని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇక, డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్తమ వైద్యులు, ఆసుపత్రులను మారుమూల గ్రామాలకు అనుసంధానం చేశామని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలిమెడిసిన్ సౌకర్యాలను పొందుతున్నారని చెప్పుకొచ్చారు. అలాగే, పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగు నీరు, మౌలిక వసతులు అందిస్తున్నాం.. పీఎం-కిసాన్ పథకం ద్వారా, రైతులకు కేంద్ర ప్రభుత్వం రూ.3 లక్షల కోట్ల ఆర్థిక సహాయం అందిస్తుంది.. అలాగే, తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల వల్ల గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26 శాతం నుంచి 5 శాతానికి తగ్గిపోయిందని నరేంద్ర మోడీ వెల్లడించారు. సమాజంలో ఎన్ని మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య అంతరం పెరుగుతూనే ఉందని ప్రధాని ఆవేదన వ్యక్తంచేశారు. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు ప్రస్తుతం తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. సమాజ సాధికారతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలు గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయన్నారు. మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడానికి సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరమని పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో భారత్‌లోని మారుమూల ప్రాంతాల ప్రజలు ఆ మహమ్మారిని ఎలా ఎదుర్కొంటారని ప్రపంచ దేశాలు అనుమానం వ్యక్తంచేసినట్లు మోదీ పేర్కొన్నారు. కానీ తమ ప్రభుత్వం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటూ మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుందన్నారు. డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్తమ వైద్యులు, ఆసుపత్రులను గ్రామాలకు అనుసంధానించామని వెల్లడించారు. గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలిమెడిసిన్ సౌకర్యాలను సైతం పొందుతున్నారన్నారు. పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు, మౌలిక వసతులు అందిస్తున్నామని మోదీ పేర్కొన్నారు. తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల మూలంగా గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26 శాతం నుంచి 5 శాతానికి తగ్గిందని వెల్లడించారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా తెలుగులో ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసిన మాజీ భారత ప్రధాన న్యాయమూర్తి ఎన్.వి. రమణ



**విజయవాడ,జనవరి 4. (రిపబ్లిక్ న్యూస్):**
.తెలుగు భాషలో ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల చేయడం ప్రజలందరికీ అర్థమయ్యేలా, అవగాహన కలిగేలా ఉంటుంది...ఇది పరిపాలనా ప్రక్రియలో పారదర్శకత పెంచడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది...ప్రజల భాషలో పరిపాలన జరగడం అనేది ప్రజాస్వామ్యంలో మరింత బలమైన చిహ్నం...ఈ దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న ముందడుగు అభినందనీయమైనది... భవిష్యత్తులో తెలుగులో కూడా అన్ని డిగ్రీలు, సాంకేతిక, వృత్తి విద్య కోర్స్ లు అందుబాటులోకి తేవడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని నేను ఆశిస్తున్నాను..."తమ మాతృభాషలో విద్యను అభ్యసించేందుకు అవకాశం కల్పించడం ద్వారా విద్యార్థులలో సృజనాత్మకత, భావ వ్యక్తీకరణ మరింత పెరుగుతాయి. సమాజ అభివృద్ధి దిశగా ఇది ఒక గొప్ప మార్గదర్శకం అవుతుంది."
తెలుగు భాషాభిమానులు, విద్యార్థులు మరియు విద్యా వేత్తలకు ఏపీ ప్రభుత్వ తాజా నిర్ణయం స్ఫూర్తి గా నిలుస్తుందని ఆశిస్తున్నాం.

# రాజకీయాలకు దూరంగా ఉండండి



**(మొదటి పేజీ తరువాయి)**ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. 'మంగళగిరిలో 2019లో నేను ఓడిపోయాను. కానీ పట్టుదలతో పరిశ్రమించి రికార్డుస్థాయి మెజారిటీతో గెలిచాను. జీవితంలో గెలుపు ఓటములు సహజం. పరీక్షలు తప్పినందుకే చాలా మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. విద్యార్థులు ధైర్యం, ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి. విద్యావ్యవస్థను రాజకీయాలకు దూరంగా ఉంచాలని నిర్ణయించాం. అందుకే ప్రముఖుల పేర్లతో పథకాలు ప్రారంభించాం. సమానత్వం విద్యార్థి దశ నుంచే ప్రారంభం కావాలి. పుస్తకాల్లో ఆటలకు పురుషుల బొమ్మలు, ఇంటి పనులకు బాలికల బొమ్మలు ఉన్నాయి. పాఠ్య పుస్తకాల్లో ఈ అసమానతలను తొలగించాలని అదేశించాను' అని లోకేశ్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలవుతుండగా గతంలో తెదేపా అధికారంలో ఉన్నప్పుడు జూనియర్ కళాశాలల్లోనూ అమలు చేశారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇంటర్ కళాశాలల్లో నిలిపివేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆదేశాల మేరకు జూనియర్ కళాశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని నిర్ణయించారు.




# నేవీ విన్యాసాలు అద్భుతంగా



**(మొదటి పేజీ తరువాయి)**ఇక, విశాఖ సాగరతీరంలో భారత నావికాదళం నిర్వహించిన విన్యాసాలు కళ్లు చెదిరేలా ఉన్నాయని పేర్కొన్నారు. నేవీ సిబ్బంది క్రమశిక్షణ చూస్తుంటే ముచ్చటేస్తోందని, గతంలో అనేక పర్యాయాలు తాను విశాఖ వచ్చానని, కానీ ఈసారి చాలా సంతోషంగా అనిపిస్తోందని తెలిపారు. గతంలో హుద్ హుద్ తుపాను విలయం సృష్టించిన సమయంలో, ఆపన్నులను ఆదుకునేందుకు నేవీ సహకారం మరువలేనిదన్నారు.దేశానికి అతి ముఖ్యమైన నావల్ హెడ్ క్వార్టర్‌గా విశాఖపట్నం తయారవ్వడం సంతోషంగా ఉందన్నారు. భారతదేశ సముద్ర సరిహద్దును రక్షించడం కోసం 1947 విశాఖలో నేవల్ స్థావరానికి పునాది పడిందని, అధికారికంగా తూర్పు నౌకాదళం 1983లో ఏర్పాటైందన్నారు.చిన్న నేవల్ బేస్‌గా ఉన్న తూర్పు నౌకాదళం కమాండ్ నేడు మహోన్నతంగా ఎదిగిందన్నారు. శనివారం విశాఖపట్నంలోని ఆర్కే బీచ్‌లో జరిగిన నేవీ ఆపరేషనల్ డెమోకు ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. నేవీ విన్యాసాలను సతీమణి భువనేశ్వరి, మనవడు దేవాన్ష్ బాబుతో కలిసి తిలకించారు. అనంతరం సీఎం ప్రసంగించారు.'మదిని మైమరపించేలా నేవీ బృందం అద్భుత విన్యాసాలను చేసి చూపించింది. వారి ధైర్యానికి, సామర్థ్యానికి, కఠోర దీక్షకు సెల్యూట్ చేస్తున్నా. నేవీ డే ఒడిశాలో జరిగినా విశాఖలో మళ్లీ డెమో నిర్వహించాలని వైస్ అడ్మినల్ నిర్ణయించడం చాలా సంతోషకరం. ఎంత క్రమశిక్షణ, కఠోర శ్రమ ఉంటేనే ఈ డెమో నిర్వహించడం సాధ్యం అవుతుంది.1971లో భారత్-పాకిస్థాన్ మధ్య జరిగిన యుద్ధంలో విశాఖపట్నం నేవల్ కమాండ్ చాలా కీలకంగా పని చేసింది. పాకిస్తాన్ సబ్ మెరైన్ ఘాజీని ధ్వంసం చేసింది మన విశాఖ తూర్పు నౌకాదళమే. ఆ యుద్ధంలో ఇండియా గెలిచి చరిత్రలో నిలిచింది. కలకత్తా నుంచి చెన్నై వరకు కోస్టల్ ప్రాంతం ఉన్నా విశాఖ నావికా దళానికి ప్రత్యేకత ఉంది' అని సీఎం చంద్రబాబు అన్నారు.

# ఆలయాల ఆధునీకరణకు పెద్దపీట

## కనకదుర్గమ్మను దర్శించుకున్న ఆనం



విజయవాడ,జనవరి 04 ప్రజా రిపబ్లిక్: రాష్ట్రంలోని ఆలయాల ఆధునికీకరణ, అభివృద్ధి, మెరుగైన సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. శనివారం ఆయన విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. కొత్త ఏడాదిలో తొలిసారిగా ఇంద్రకీలాద్రికి వచ్చిన మంత్రికి దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ఇన్‌ఛార్జి ఈవో రామచంద్ర మోహన్, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. దర్శనం పూర్తయ్యాక మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలంతా ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆ దుర్గమ్మను కోరుకున్నట్లు చెప్పారు. అనంతరం ఆలయ అధికారులతో సమావేశమైన ఆనం.. ఆలయ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. భక్తులకు సౌకర్యవంతంగా దర్శనం కలిగేలా చర్యలు తీసుకోవాలని.. భక్తులతో సెక్యూరిటీ సిబ్బంది మర్యాద పూర్వకంగా ప్రవర్తించేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

# పోలవరం ఉత్తరాంధ్ర, సీమలకు వరం

**(మొదటి పేజీ తరువాయి)**
నీటి కోసం యుద్ధాలు జరిగేవి. తుంగభద్ర హై లెవెల్ కెనాల్‌లో నీళ్లు తక్కువ వస్తే.. రెండు టీఎంసీల నీటిని కర్నూలు నుంచి మళ్లించి ఇవ్వమని అనంతపురం జిల్లా రైతులు ధర్నా చేసేవారు. కర్నూలు వాళ్లు ఇవ్వొద్దని ధర్నా చేసే పరిస్థితి ఉండేది. పట్టిసీమ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత రైతుల ఆందోళనలు తగ్గాయి. కరవు గురించి శాసనసభలో చర్చలే లేకుండా పోయిన పరిస్థితి. ఒక చిన్న ప్రాజెక్టు రాయలసీమ భూభాగంలోని అనేక మార్పులకు కారణమైందని అన్నారు. పోలవరంపై సీఎం చంద్రబాబు ప్రధానంగా దృష్టిసారించారు. పోలవరం పూర్తిచేయడంతో పాటు బనకచర్ల వరకు నీళ్లు తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అక్కడి నుంచే కర్నూలు, నంద్యాల, కడప, చిత్తూరు, అనంతపురం తదితర ప్రాంతాలకు నీరు చేరుతుంది. బనకచర్లకు నీటిని తీసుకెళ్లేందుకు నదుల అనుసంధాన ప్రాజెక్టును కూడా చేపట్టబోతున్నారు. అందుకే పోలవరం ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేయబోతున్నారు. గత ఐదేళ్లలో పోలవరం పనులు ఆపిందెవరో జగన్ చెప్పాలి? మేం ఇచ్చిన హామీలు మాకు తెలుసు.. మీరు చెప్పనక్కర్లేదు. మేం వచ్చాక 74 కేంద్ర పథకాలు మళ్లీ అమలు చేస్తున్నాం. ఏ రాష్ట్రానికీ లేని అప్పు మన రాష్ట్రానికి ఉందంటే జగనే కారణం. ధాన్యం సేకరించిన 48 గంటల్లోగా రైతుకు డబ్బు చెల్లిస్తున్నాం. మీరు చేసినట్టు ధాన్యం కొనుగోలు కేంద్రాలు మేం మూసేయలేదు. రైతుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు మేం పనిచేస్తున్నాం' అని పయ్యావుల కేశవ్ తెలిపారు.

# ప్రభుత్వ జూనియర్ మహిళా కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం..!





నంద్యాల,జనవరి 4. (రిపబ్లిక్ న్యూస్): రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో చదివే దాదాపు 1.5 లక్షల మంది విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నామని రాష్ట్ర, న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ మహిళా కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం లాంఛనంగా ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ జి రాజకుమారి, డీఈవో జనార్ధన్ రెడ్డి, డిఐఈఓ సునీత, కళాశాల ప్రిన్సిపల్ సోమశేఖర్, ఉర్దూ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కరిముల్లా. ఉర్దూ కాలేజ్ ఇన్స్పెక్టర్ అసుముద్దీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాలలో డ్రాపవుట్స్ తగ్గించేందుకు ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఎన్నికల ముందు చేసిన వాగ్దానం మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, మోడల్ స్కూల్, కస్తూరిబా గాంధీ విద్యాలయాలు, హై స్కూల్ ప్లస్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులందరికీ మధ్యాహ్న భోజన పథకాన్ని అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ ఏడాది ఇందుకోసం 27.39 కోట్లు వచ్చే విద్యా సంవత్సరంలో 85.84 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. అలాగే బోధనా విధానాన్ని మెరుగుపర్చేందుకు జిల్లా, రీజనల్ స్థాయిలో అకడమిక్ గైడెన్స్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎజిఎంసి)లను ఏర్పాటు చేశారన్నారు. క్రమం తప్పకుండా పేరెంట్ %-% టీచర్స్ సమావేశాలను నిర్వహిస్తూ విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను తల్లిదండ్రులకు అందజేస్తున్నారన్నారు. రోజువారీగా విద్యార్థుల పనితీరు, హోం వర్క్, గైర్హాజరు వివరాలను వాట్సాప్ గ్రూపుల ద్వారా సమాచారాన్ని తెలియజేస్తున్నారన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అసెస్మెంట్ ప్రక్రియను మరింత సామర్థ్య ఆధారితంగా మార్చడానికి వీలుగా ఎం సి క్యూ లు, చిన్న ప్రశ్నలపై ఎక్కువ దృష్టి ఉంటుందని. వచ్చే విద్యా సంవత్సరం నుండి ఎంసెట్/నీట్ పరీక్షల మెటీరియల్, ప్రాక్టికల్ రికార్డులు, పుస్తకాలు ఇంటర్మీడియట్ విద్యార్థులకు స్టూడెంట్ కిట్లను అందజేస్తారన్నారు. ఒకేషనల్ విద్యార్థులకు డ్యూయల్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ అమలుకు చర్యలు చేపట్టారని. నేషనల్ కౌన్సిల్ ఫర్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ సహకారంతో ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలని, ఒకేషనల్ విద్యార్థులకు ఉపాధి అవకాశాలను పెంచడానికి బోర్డు సర్టిఫికేషన్‌తో పాటు %చీూుఖీ% సర్టిఫికేషన్ కోసం ప్రమాణాలను రూపొందించామన్నారు.



జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యం గల మెళుకువలను అందిపుచ్చుకొని ఉన్నతమైన ఆలోచనలను కలిగి ఉండాలని ఉద్బోధించారు. ప్రభుత్వం విద్యారంగంలో అనేక కీలక మార్పులను తీసుకొచ్చి వినూత్న సంస్కరణలను ప్రవేశపెట్టిందన్నారు. ఇందులో భాగంగానే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం కింద విద్యార్థులకు ప్రతిరోజు నాణ్యమైన మెనూతో ఆహార పదార్థాలను అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం కోట్ల రూపాయలను వెచ్చిస్తోందన్నారు 1941 లో జన్మించిన డొక్కా సీతమ్మ సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని మధ్యాహ్న భోజన పథకానికి ఆమె పేరు పెట్టడం జరిగిందన్నారు. అప్పట్లో డొక్కా సీతమ్మ నిరుపేదలందరికీ ఉచితంగా భోజనం పెట్టె అంశాన్ని ఆకలిగా ఉందని అప్పటి పాలకులు డొక్కా సీతమ్మను పరీక్షించారు. గోదావరి నది ఉదృతంగా ప్రవహిస్తుందని భర్త వారించినా అప్పటి పాలకులకు నీటిలో భోజనం ఇచ్చేందుకు వెళ్లిన డొక్కా సీతమ్మకు ప్రకృతితో పాటు దైవం కూడా అనుకూలించి గోదావరి నది మధ్యలో రెండుగా చీలి బాటను వేసిందని కలెక్టర్ తెలిపారు. ఇలాంటి వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని సానుకూల దృక్పథాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. మార్కుల కోసం కాకుండా విషయ పరిజ్ఞానంపై



కమాండ్ పెంచుకుంటే పోటీ పరీక్షల్లో నెగ్గుకొచ్చే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. క్రమశిక్షణ, పూర్వ సాంప్రదాయాలు, ప్రశ్నించే తత్వం కలిగి ఉంటే చదివే వరిస్తుందన్నారు. చదువుకునే సమయంలో కాలాన్ని వృధా చేయకుండా మొబైల్ ఫోన్లకు బానిస కాకుండా పెద్దలు, ఉపాధ్యాయులు చెప్పిన నైతిక విలువలను నేర్చుకుంటూ ఉన్న స్థానం నుండి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. అంతకుముందు జనవరి ఒకటో తేదీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి వచ్చిన మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులు తీసుకువచ్చిన నోటు పుస్తకాలను జూనియర్ కళాశాలలో మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.

## రద్దీరోజులందు స్పర్శదర్శనంలో మార్పులు



శ్రీశైలం ప్రతినిధి జనవరి 0 4. (రిపబ్లిక్ న్యూస్) శ్రీశైలమహాక్షేత్రాన్ని దర్శించే భక్తుల రద్దీ రోజురోజుకు పెరుగుతున్న కారణంగాను మరియు సర్వదర్శన క్యూలైనులోని సామాన్య భక్తులకు ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో రద్దీరోజులందు శ్రీస్వామివారి స్పర్శదర్శన ఏర్పాటు విషయములో మార్పులు చేయబడ్డాయి. ఇక మీదట రద్దీ ఎక్కువగా ఉండే ప్రతీ శని,ఆది, సోమవారాలు మరియు ప్రభుత్వ సెలవురోజులలో కేవలం రెండు పర్యాయాలు మాత్రమే స్పర్శదర్శనానికి అవకాశం కల్పించబడుతుంది. ఈ రద్దీరోజులందు ఉదయం గం. 7.30ని.లకు మరియు రాత్రి గం.9.00లకు మాత్రమే ఈ స్పర్శదర్శనం కల్పించబడుతుంది. ఇతర సమయమంతా కూడా శ్రీస్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతుంది. ఈ రద్దీరోజులలో గతంలో అమలులో ఉన్న మధ్యాహ్న కాలపు స్పర్శదర్శనం పూర్తిగా నిలుపుదల చేయబడింది. భక్తులు ఈ స్పర్శదర్శనం టికెట్లను ఆన్లైన్ ద్వారా పొందవలసి ఉంటుంది. ఒక్కొక్క విడతలో కేవలం 500 టికెట్లు మాత్రమే జారీ చేయబడుతాయి. అలాగే రద్దీ ఎక్కువగా ఉండే ప్రతీ శని, ఆది, సోమవారాలు మరియు ప్రభుత్వ సెలవురోజులలో ఆర్జిత కుంకుమార్చనలు ( సేవా రుసుము రూ.1000/-లు) అమ్మవారి ఆలయంలోని ఆశీర్వచన మండపంలో నిర్వహింపబడుతాయి. కావున భక్తులు ఈ మార్పులను గమనించవలసినదిగా తెలియజేయడమైనది.

## పాఠశాల ర్యాంకింగ్ ను మెరుగుపరచుకోండి

**పదవ తరగతి పరీక్షల ఉత్తీర్ణతా శాతాన్ని పెంచేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోండి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల, జనవరి 04, రిపబ్లిక్ న్యూస్ :- జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించి పాఠశాల ర్యాంకింగ్ ను మెరుగుపరచుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాఠశాల ర్యాంకింగ్, పదవ తరగతి పరీక్షల ఉత్తీర్ణత శాతంపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డిఈఓ జనార్దన్ రెడ్డి, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పాఠశాలల్లోని



విద్యార్థుల అభ్యాస పనితీరు, టాయిలెట్లు, త్రాగునీటి వసతి, కిచెన్ గార్డెన్స్, లైబ్రరీ బుక్స్, ఇష్యూ రిజిస్టర్ తదితర చిన్న చిన్న మౌలిక సదుపాయాలపై పాఠశాలల వారీగా స్టార్ రేటింగ్ ఇవ్వడం జరుగుతుందని ఇందుకు అనుగుణంగా పాఠశాలల రేటింగ్ స్థాయిని మెరుగుపరుచుకోవాలని హెడ్మాస్టర్ లను సూచించారు. పాఠశాలలో చిన్న చిన్న మౌలిక వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని వసతుల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. తాను ఇకపై పాఠశాలల ఆకస్మిక తనిఖీల్లో పాఠశాలల ర్యాంకింగ్ ను హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులతో సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఉత్తీర్ణత శాతంపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. వచ్చేవారం నుండి పదవ తరగతి పబ్లిక్ పరీక్షల అంశంపై ప్రతివారం సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు.

## ఐదు కేజీల గంజాయిస్వాధీనం

**ముగ్గురు వ్యక్తులు అరెస్టు - తాలూకా సీఐ**





నంద్యాల క్రైం, జనవరి 4, (రిపబ్లిక్ న్యూస్): జింకల మద్దిలేటి, బొంత శ్రీనివాసులు, షేక్ యూసుఫ్ వ్యక్తుల వద్ద నుండి తాలూకా సీఐ ఐదు కేజీల గంజాయని స్వాధీనము చేసుకొని వారిని అరెస్టు చేయడం జరిగింది. ఇందులో ప్రధాన ఏ1 ముద్దాయి అయిన జింకల మద్దిలేటినీ అతనికి సామర్లకోటకు చెందిన వాసు అను అతనితో పరిచయం ఉంది, అతని సహాయముతో రైలు ద్వారా గంజాయిని తెప్పించుకొని, నంద్యాల, చుట్టూ ప్రక్కల గ్రామములలో ఏ2 ముద్దాయి బొంత శ్రీనివాసులు తో కలిసి గంజాయిని చిన్ని చిన్ని పాకెట్ లుగా చేసుకొని అమ్ముకొని సొమ్ము చేసుకుంటూ ఉంటాడు. శనివారం పట్టనంలోని సాయి బాబా గుడి దగ్గర ఏ3 ముద్దాయి అయిన షేక్ యూసుఫ్ కు అతని టీ స్టాల్ వద్ద గంజాయి ఇస్తూ ఉండగా, నంద్యాల తాలూకా పోలీసు వారు తన సిబ్బంది సహాయముతో అరెస్టు చేయడమైనది. ఏ1 ముద్దాయి అయిన జింకల మద్దిలేటి పై గతములో అవనిగడ్డ లోనూ మరియూ మహానంది పోలీసు స్టేషన్ లోనూ ఇతనిపై గంజాయి కేసులు కలవు. ముద్దాయిల అరెస్టులో కీలక పాత్ర పోషించిన నంద్యాల తాలూకా సీఐ ఈశ్వరయ్యని, వారి సిబ్బందిని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, డీఎస్పీ శ్రీనివాస రెడ్డి ప్రత్యేకముగా అభినందించడమైనది. గంజాయికి సంభందించిన ఫిర్యాదులు 1972 నెంబర్ కి డయాల్ చేసి సమాచారము ఇవ్వవలసినదిగా, అట్లు సమాచారం ఇచ్చిన వారి వివరములు గోప్యముగా ఉంచబడునని పోలీసు వారు తెలియజేశారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల లబ్ధి

**-లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి వేడుకలు. - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**








నంద్యాల జనవరి 04, రిపబ్లిక్ న్యూస్ :: రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమ లబ్ధి చేకూర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. శనివారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి సందర్భంగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఫాతిమా, డిఇఓ జనార్దన్ రెడ్డి, జాతీయ అంధుల సంస్థ అధ్యక్షులు అనిల్, సుబ్రహ్మణ్యం, పుష్పరాజు, జనరల్ సెక్రెటరీ మహేశ్వర్ రెడ్డి, విజువల్లి చాలెంజ్డ్ ఎంప్లాయ్ ప్రెసిడెంట్ ఓబులేష్, వీరేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాల లబ్ధిని చేకూరుస్తోందన్నారు. ప్రస్తుత కాలమాన పరిస్థితులకు అనుగుణంగా సాంకేతికతను అప్డేట్ చేసుకుంటూ వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకునే ప్రయత్నం చేయాలని విభిన్న ప్రతిభావంతులను సూచించారు. 217 సంవత్సరాల తర్వాత కూడా ఫ్రాన్స్ లో జన్మించిన లూయిస్ బ్రెయిలీని స్మరించుకుంటూ వేడుకలు నిర్వహించుకుంటున్నామని అలాంటి మహనీయ వ్యక్తులు స్ఫూర్తిగా తీసుకొని మసులుకోవాలన్నారు. విభిన్న ప్రతిభావంతులు మనసున్న పెద్ద వాళ్ళని... కల్మషం లేని వ్యక్తులని ఒకటి లోటున్నా ఇంకొక ప్రతిభ భగవంతుడు ఖచ్చితంగా ఇస్తారని ఎన్ని కష్టాలు వచ్చినా ఎదుర్కొనే శక్తి తమలో ఉండాలని కలెక్టర్ అన్నారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కింద సబ్సిడీ రుణాలు, చిన్న వ్యాపారాలు చేసుకునేందుకు ముద్రా రుణాలు, విశ్వకర్మ యోజన పథకం కింద యూనిట్ల మంజూరుకు సంబంధించిన రుణాలన్నీ అర్హులైన వాళ్లందరికీ మంజూరు చేస్తామన్నారు. అంధత్వంతో ఉన్న వ్యక్తులకు పునాది అయిన లిపిని మర్చిపోకుండా నిరంతరాయంగా కొనసాగిస్తూ సామర్థ్యం కలిగిన నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. బోగస్ పెన్షన్ తీసుకుంటున్నట్లు సభ్యులు లేవెత్తిన లేవనెత్తిన అంశాలపై కలెక్టర్ ప్రస్తావిస్తూ రీ వెరిఫికేషన్ నిర్వహించి అనర్హులను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. శారీరక వైకల్యం 40 శాతం పైబడి ఉన్న విభిన్న ప్రతిభావంతులకు మెడికల్ సర్టిఫికెట్లు మంజూరు చేస్తామన్నారు. అర్హత కలిగిన వ్యక్తులకు అంత్యోదయ, అన్న యోజన కార్డుల మంజూరుపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అర్హత గల విభిన్న ప్రతిభావంతులకు రెండు సెంట్ల స్థలాన్ని కూడా కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో 11వేల టిట్కో గృహాలు వున్నాయని విభిన్న ప్రతిభావంతులకు క్రింది పోర్షన్ లో ప్లాట్లు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ గా తాను వచ్చిన తొలి రోజుల్లోనే విభిన్న ప్రతిభావంతులు అధికారులను కలిసేందుకు అవసరమైన రాంపు, రైలింగ్, వీల్ చైర్స్ ఏర్పాటు చేశామన్నారు.

## బనవాసి గురుకుల చదువుతున్న విద్యార్థులకు రక్షణ కల్పించి
# లైంగికంగా వేధిస్తున్న పురుష అధ్యాపకుల్తను
# శాశ్వతంగా విధుల నుండి తొలగించాలి-ఐద్వా, ఎస్ ఎఫ్ ఐ

**కర్నూల్ ప్రతినిధి జనవరి 4: ప్రజా రిపబ్లిక్:** కర్నూలు జిల్లాలో బనవాసి బాలికల గురుకుల కళాశాల విద్యార్థినిలను లైంగికంగా వేధిస్తున్న పురుష అధ్యాపకులపై తక్షణమే కేసులు నమోదు చేసి విద్యార్థినీలకు ధైర్యం కల్పించాలని సి ఎస్ విజయానంద్ ఐద్వా ఎస్ఎఫ్ఐ నాయకులు కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఐద్వా జిల్లా కార్యదర్శి అలివేలమ్మ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా మాట్లాడుతూ ఎమ్మిగనూరు మండలం బనవాసి గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ గురుకుల కళాశాల బాలికల లో ఇంటర్మీడియట్ చదువుతున్నటువంటి విద్యార్థినిల పట్ల పురుషాధ్యాపకులైన మద్దిలేటి గ్రంథాలయంలో విద్యార్థినిలు పుస్తకాలు చదవడానికి వెళ్ళినప్పుడు అసభ్యంగా ప్రవర్తిస్తూ ఎక్కడపడితే అక్కడ తకటం చేస్తున్నాడు. నారాయణ స్వామి ఎకనామిక్స్ మీ ప్రాక్టికల్ మార్కులు నా చేతిలో ఉన్నాయంటూ నేను ఫీల్ అయ్యేవిధంగా ముద్దులు పెట్టాలి నన్ను కౌగిలించుకోవాలి లేకపోతే మిమ్మలిని ఫెయిల్ చేస్తాను అంటూ బెదిరిస్తున్నాడు,రమణ అసభ్యంగా మాట్లాడుతున్నాడు, శ్రీధర్ ఫీజిక్స్ రాత్రి 10 గంటల సమయంలో క్లాసు పెట్టుకోవటం రాత్రి క్లాస్ లోకి వచ్చిన విద్యార్థులను నైటిలు వేసుకుని రండి కలర్ డ్రెస్సులు వేసుకుని రండి కలర్ ఫుల్ గా



ఉండండి అంటూ మాట్లాడుతూ ఎక్కడ పడితే అక్కడ తాకడం జరుగుతుంది. ఈ విషయాలు అన్నిటిని ప్రిన్సిపల్ శ్రీనివాస్ గుప్తా దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఆయన మరియు మహిళా అధ్యాపకులు సునీత పిడి సుకన్య పిల్లలను తిట్టడం జరుగుతుంది. కొన్ని సందర్భాలలో ఇంగ్లీష్ లెక్చరర్ సునీత, పీడీ మేడం సుకన్య సార్ వాళ్ళ పిలిస్తే ఎందుకు మీరు వెళ్లడం లేదు అంటూ విద్యార్థినిలను ఇబ్బంది గురి చేయడం జరుగుతుందని మా దృష్టికి తీసుకువచ్చారు. కాబట్టి వీరందరినీ తక్షణమే విధుల నుంచి తొలగించి విద్యార్థినిలకు రక్షణ కల్పిస్తూ బయట ఉన్నటువంట నారాయణస్వామి రమణ శ్రీధర్ సుజాత సుకన్యలతో



పాటు ఇంకా విద్యార్థులకు ఇబ్బంది గురిచేసిన అధ్యాపకులపై కూడా ఫోక్స చట్టం కింద కేసు నమోదు చేసి విద్యార్థులకు రక్షణ కల్పించాలని కోరడం, అదేవిధంగా అక్కడ ఉన్నటువంటి సీసీ కెమెరాలు 24 గంటలు పనిచేసేలాగా చేయాలని అక్కడ ఇప్పుడు ఉన్న ఫ్యాకల్టీ ని తీసేసి కొత్తగా మహిళ ఫ్యాకల్టీ నియమించాలని కోరడం జరిగింది. సి ఎస్ స్పందిస్తూ వెంటనే ట్రైన్ కలెక్టర్ సందర్శించి అక్కడ ఉన్న సమస్యలను విద్యార్థులతో మాట్లాడి నాకు రిపోర్ట్ పంపించమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది రిపోర్టు ఆధారంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు శ్యామల ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి సాయి నగర నాయకులు ఆర్యన్ తదితరులు పాల్గొన్నారు

## క్రీడలు విద్యార్థులలో మానసిక ఉల్లాసాన్ని
# చైతన్యాన్ని కలుగజేస్తాయి

**కర్నూల్ ప్రతినిధి జనవరి 4. (రిపబ్లిక్ న్యూస్) :** మాజీ ఎమ్మెల్యే మరియు వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి శనివారం ఏపీఎస్పీ సెకండ్ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెట్ మహబూబ్ బాషా కలిపి ఫీస్ ఇంటర్నల్స్ స్కూల్ వారి స్పోర్ట్స్ మీటిలో పాల్గొన్నారు. ఎస్వి మోహన్ రెడ్డి అసిస్టెంట్



కమాండెంట్ క్రీడాజ్యోతిని వెలిగించి స్పోర్ట్స్ మీట్ ప్రారంభించారు. సందర్భంగా ఎస్ వి మోహన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల మానసిక ఉల్లాసానికి ఉపయోగపడతాయని అదేవిధంగా నేటి పోటీ ప్రపంచంలో ఇతరుల కన్నా ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా పొందుతారని అన్నారు మహబూబ్ బాషా మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడలు పోలీస్ సెలక్షన్లలో ప్రధాన భూమిక పోషిస్తాయని అందుకొరకే ప్రతి విద్యార్థి క్రీడల పట్ల అవగాహన పెంచుకొని చక్కగా చదువుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ నాసిర్, పత్త బాషా, కిషన్, రాజశేఖర్, అశోక్, మునీర్ బాషా,సోహెయిల్ బుల్లెట్ బాషా, వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

# శివారు ప్రాంతాల అభివృద్ధికి చర్యలు





కర్నూల్ ప్రతినిధి జనవరి 04 ప్రజా రిపబ్లిక్: నగర పరిధిలో ఉన్న శివారు ప్రాంతాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అన్నారు. శనివారం పెద్దపాడు, ఎ.నాగులపురం, వై.జంక్షన్, బి.క్యాంపు, సి.క్యాంపు ప్రాంతాల్లో కమిషనర్ విస్తృతంగా పర్యటించారు. పలు సమస్యలను పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎ.నాగులపురం, వై.జంక్షన్ సమీపంలోని వాసవి నగర్ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణానికి, సి.క్యాంపు కూడలిలో ఉన్న నగరపాలక వ్యాపార సముదాయంలో మరమ్మత్తు పనులను చేపట్టాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. పెద్దపాడులో పారిశుద్ధ్య పనులను మరింత మెరుగుపరచాలని, బి.క్యాంపులో నూతనంగా నిర్మించిన రహదారిపై స్పీడ్ బ్రేకర్లు ప్రజలకు స్పష్టంగా కనపడేలా సింబల్ బోర్డులు ఏర్పాటు చేయాలని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఆరోగ్యధికారి డా కె.విశ్వేశ్వర్ రెడ్డి, ఎంఈ శేషసాయి, డిఈఈలు క్రిష్ణలత, మనోహర్ రెడ్డి, ఏఈ భాను ప్రతాప్, బిల్డింగ్ ఇంస్పెక్టర్ అంజాద్ బాష, శానిటేషన్ ఇంస్పెక్టర్ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల చదువు కోసం నిరంతరం పాటుపడిన
# మహిళా చైతన్య మూర్తి సావిత్రిబాయి పూలే
### - పి నిర్మలమ్మ శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్

**కర్నూల్ ప్రతినిధి జనవరి 4 ప్రజా రిపబ్లిక్:** భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా, భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కర్నూలు కమిటీ ఆధ్వర్యంలో బాలికల సంక్షేమ వసతి గృహంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సోషల్ మీడియా, డ్రగ్స్ ప్రభావం - విద్యార్థుల కర్తవ్యం అనే అంశంపై సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కర్నూలు నగర సహాయ కార్యదర్శి మల్లేష్ అధ్యక్షతన జరిగిన సదస్సును ఉద్దేశించి శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ నిర్మలమ్మ , ఐద్వా జిల్లా కార్యదర్శి అలివేలమ్మ , ఎస్ఎఫ్ఐ కర్నూలు నగర కార్యదర్శి సాయి ఉదయ్, హాస్టల్ వార్డెన్స్ బెన్నమ్మ , రజిని మాట్లాడుతూ



ఆధునిక భారత చరిత్రలో దుర్వతార, మహిళల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి, సామాజిక ఉద్యమకారిని, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని అన్నారు.కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేశారు. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని అన్నారు. సదస్సు ఉద్దేశించి మాట్లాడుతూ సోషల్ మీడియా డ్రగ్స్ కు ప్రభావితమై జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. సోషల్ మీడియా ప్రభావితం వల్ల చదువు మీద నిర్లక్ష్యం చూపుతున్నారు. సోషల్ మీడియా విద్యార్థులు దూరంగా ఉండడం వల్ల ఉన్నత భవిష్యత్తును నిర్మించుకున్న వాళ్ళు అవుతారు. అసభ్యకర వాతావరణం విద్యార్థులకు సోషల్ మీడియా నష్టం కలిగిస్తుందని కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్న ఎక్సైంజ్ అధికారులపై చర్యలు తీసుకోవాలి-డివైఎఫ్ఐ




**కర్నూల్ ప్రతినిధి జనవరి 4: ప్రజా రిపబ్లిక్:**బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్న ఎక్సైంజ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నగేష్ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర డిమాండ్ చేశారు. ఈరోజు డివైఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర నగేష్ మండల అధ్యక్షులు సురేష్ తో కలిసి పత్రిక ప్రకటన చేశారు.కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను అరికట్టాలని నవంబర్ 24న అధికారులకు వినతిపత్రం అందజేశామన్నారు. నెలరోజులు పూర్తయినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. ఇళ్లల్లో రహస్యంగా నిర్వహించే బెల్ట్ షాపులు కూటమి ప్రభుత్వం పుణ్యమా ప్రధాన రహదారిలో దాబాలను తలపించేలాగా నిర్వహిస్తున్నారని విమర్శించారు. అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళకు ముందు ఇళ్లల్లో నిర్వహించిన నిర్వాహకులు ఇప్పుడు ప్రధాన రహదారిలో నిర్వహించడంలో అంతర్యం ఏమిటో అధికారులు చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారుల మౌనం అనేక అనుమానాలకు దారితీస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి బెల్ట్ షాపులు నిర్వహిస్తే తాట తీస్తామని ప్రకటనలు చేస్తున్నారని దానిని అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలియజేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిర్వాహకులపై చర్యలు తీసుకుని,మద్యాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామస్తులతో కలిసి ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

# ప్రభుత్వ ప్రోత్సాహకాలను అందిపుచ్చుకుని ఎదగాలి
### ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథక ప్రారంభోత్సవంలో నగరపాలక కమిషనర్

**కర్నూల్ ప్రతినిధి జనవరి 04 (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రత్యేక దృష్టి సారించిందని, అందులో భాగంగానే ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని పునః ప్రారంభించినట్లు నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు శనివారం పాతబస్తీలోని ప్రభుత్వ మైనారిటీ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథక ప్రారంభోత్సవ కార్యక్రమానికి కమిషనర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే కాకుండా కళాశాలల్లో సైతం మధ్యాహ్న భోజన పథకం ప్రవేశ పెట్టడం, విద్యార్థులకు ఎంతగానో ఉపయోగకరమన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రభుత్వం లక్ష్యంగా



పెట్టుకుందన్నారు. తద్వారా పేదల ఆర్థిక జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ప్రైవేటు విద్యా సంస్థలకు ధీటుగా, రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను రూపుమాపేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం



ఇచ్చే ప్రోత్సాహకాలు, సదుపాయాలను అందిపుచ్చుకుని విద్యార్థులు ఉన్నతమైన స్థానాలను అధిరోహించాలని కమిషనర్ ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కమిషనర్ భోజనం చేశారు. తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలు ప్రారంభం



**కర్నూలు ప్రతినిధి జనవరి 4. (రిపబ్లిక్ న్యూస్):**కర్నూల్ నగరంలోని మాంటి ఇంటర్నేషనల్ పాఠశాలలో జిల్లాస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యావేత్త కేవీ సుబ్బారెడ్డి, డాక్టర్ త్రినాథ్, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు క్రమశిక్షణతో ప్రతిరోజు తమకు నచ్చిన క్రీడల్లో సాధన చేసి మాటి క్రీడాకారులుగా రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ప్రతిరోజు మార్షల్ ఆర్ట్స్ లో సాధన చేయడం ద్వారా క్రమశిక్షణ అలవాడి ఉత్తమ క్రీడాకారులుగా రాణిస్తారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కిక్ బాక్సింగ్ సంఘం కార్యదర్శి నరేంద్ర ఆచారి పాల్గొన్నారు.

## డాక్టర్. సిరిగిరెడ్డి జయారెడ్డి ఆధ్వర్యంలో
# ఘనంగా ప్రపంచ హిప్నోసిస్ దినోత్సవం వేడుకలు

**కర్నూల్ ప్రతినిధి జనవరి 04 (రిపబ్లిక్ న్యూస్):** ప్రపంచ హిప్నోసిస్ దినోత్సవం సందర్భంగా వ్యక్తిత్వ వికాసం కార్యక్రమాన్ని కర్నూలు ప్రభుత్వ మెడికల్ కళాశాల లోని న్యూ లెక్చరర్ గ్యాలరీ లో నిర్వహించారు. మోటివేషనల్ స్పీకర్ ప్రముఖ సైకాలజిస్టు మరియు క్లినికల్ హిప్నోథెరపిస్టు డాక్టర్. సిరిగిరెడ్డి జయారెడ్డి అధ్యక్షతన ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్. కృష్ణ మోహన్, డాక్టర్ టీ. సాయి సుధీర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా డాక్టర్ సిరిగిరెడ్డి జయారెడ్డి వైద్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ముందుగా విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మానసిక ఒత్తిడిని ఎమోషనల్ ఇంటెలిజెంట్ లా తొలగించుకోన వచ్చునని వ్యక్తిగత సమస్యలను, చదువు సమస్యలను, ఆరోగ్య సమస్యలను ఎమోషనల్



ఇంటెలిజెంట్ ద్వారా తొలగించుకొనవచ్చునని తెలిపారు. ఆత్మహత్యలు నివారించుకొనవచ్చునని ఏకాగ్రతతో వాటిని సక్రమంగా చేయడానికి హిప్నోథెరపి ఎంతో బాగా పనిచేస్తుందని డాక్టర్ జయారెడ్డి తెలిపారు. వ్యక్తిత్వ వికాసం అనేది వ్యక్తిగత ఎదుగుదలకు ఉపయోగపడుతుందని డాక్టర్ జయారెడ్డి పేర్కొన్నారు.మోటివేషనల్ క్లాసులు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. డాక్టర్. కృష్ణమోహన్ మాట్లాడుతూ పర్సనాలిటీ డెవలప్ మెంట్ తోపాటు హిప్నోథెరపి కుడా విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. క్లినికల్ హిప్నోథెరపిస్టు డాక్టర్. జయారెడ్డి ప్రపంచ హిప్నోసిస్ దినోత్సవం సందర్భంగా ప్రాక్టికల్ సైంటిఫిక్ డెమో ఇవ్వడం విద్యార్థులకు ఆశ్చర్యాన్ని కలిగించిందన్నారు. ఈసందర్భంగా డాక్టర్. జయారెడ్డిని కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మోటివేషన్ క్లాసుల బ్రోచర్ ను వైద్య కళాశాల వైస్. ప్రిన్సిపాల్ డాక్టర్. టీ. సాయి సుధీర్, డాక్టర్. కృష్ణ మోహన్ లు డాక్టర్. జయారెడ్డి తో కలిసి విడుదల చేశారు. ఈకార్యక్రమంలో వైద్య విద్యార్థులు,కాలేజ్ స్టాఫ్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# దేశం, రాష్ట్రం గర్వించే విధంగా విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ కనపరచాలి

## - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ద్వారా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభం

రాష్ట్ర వ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న 1,48,149 మంది విద్యార్థులకు 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' అమలు

విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకం అమలుకు ఈ ఏడాది రూ.28 కోట్లు, వచ్చే విద్యాసంవత్సరంలో రూ.86 కోట్లు ఖర్చు చేయనున్న ప్రభుత్వం



**కర్నూలు ప్రతినిధి జనవరి 4 (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న 1,48,149 మంది విద్యార్థులకు 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' అమలు చేస్తూ ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టికాహారం అందచేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పేర్కొన్నారు.శనివారం స్థానిక బి.క్యాంపు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇంటర్మీడియట్ విద్యార్థులకు 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియేట్ విద్యార్థులకు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' కార్యక్రమంలో తాను భాగస్వామి అవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 10 వ తరగతి వరకు అమలు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా ఈ పథకాన్ని ప్రభుత్వం అమలు చేయడం జరుగుతోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఈ పథకం అమలు అవుతోందన్నారు.. ఈ ఆర్థిక సంవత్సరంలో 28 కోట్ల రూపాయలను, వచ్చే ఆర్థిక విద్యా సంవత్సరం నుండి 86 కోట్ల రూపాయలను ఈ పథకం అమలు కోసం ప్రభుత్వం ఖర్చు చేయనుందన్నారు..ప్రభుత్వ కళాశాలల్లో చదువుకునే 1,63,750 మంది విద్యార్థినీ, విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద పౌష్టికాహారం అందించాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి, రాష్ట్ర విద్యా శాఖా మంత్రి ఈ పథకానికి శ్రీకారం చుట్టారని సీఎస్ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా మేధో శక్తి, శారీరక బలంతో పాటు మానసిక వికాసం కలిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు.. కర్నూలు జిల్లాలో ఉన్న 23 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న 8678 మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందుతున్నారన్నారు..

రాష్ట్రంలో 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు గాను 398 జూనియర్ కళాశాలలు మధ్యాహ్న భోజనం అమలవుతున్న ప్రభుత్వ పాఠశాలలతో అనుసంధానమై ఉన్నందున ఎలాంటి ఇబ్బంది లేకుండా అక్కడే నాణ్యత కలిగిన భోజనాన్ని తయారు చేసి సరైన సమయానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు పంపిస్తారన్నారు..మిగిలిన 77 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా మధ్యాహ్న భోజనం ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు..

మధ్యాహ్న భోజనం మెనూ కూడా ప్రతిరోజు ఒకటే రకమైన మెనూ కాకుండా, రోజు కొక విధంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందన్నారు..సోమవారం నాడు కూరగాయల పలావ్, కోడిగుడ్డుకూర, వేరుశనగ బెల్లం చిక్కి, మంగళవారం నాడు పులిహోర, దొండకాయ పచ్చడి, ఉడికించిన కోడిగుడ్డు, రాగిజావ, బుధవారం నాడు కూరగాయల అన్నం, ఆలూకుర్మా, ఉడికించిన కోడిగుడ్డు, వేరుశనగ బెల్లం చిక్కి , గురువారం నాడు సాంబార్ బాత్/లెమన్ రైస్, టమోట పచ్చడి, ఉడికించన కోడిగుడ్డు, శుక్రవారం నాడు అన్నం, ఆకుకూర పప్పు, ఉడికించిన కోడిగుడ్డు, వేరుశనగ బెల్లం చిక్కి, శనివారం నాడు ఆకుకూర అన్నం, పప్పుచారు, రాగిజావ, స్వీట్ పొంగల్ ఈ విధంగా ప్రోటీన్, ఫైబర్,కార్బోహైడ్రేట్ లతో సమతుల ఆహారం ఉండే విధంగా మెనూ ఉందని సీఎస్ వివరించారు..

రాష్ట్రం, దేశం గర్వించదగ్గ మంచి పౌరులుగా, మంచి మేధావులుగా, అన్ని రంగాల్లో కూడా విశేష ప్రతిభను చూపించి ఈ కళాశాలకు మంచి పేరు తీసుకొని రావాలని సీ ఎస్ విద్యార్థులను ఆశీర్వదించారు..జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కర్నూలు జిల్లాకు విచ్చేసి ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థులకు అమలు చేస్తున్న "డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం" లో పాల్గొనడం చాలా గర్వకారణమన్నారు. కార్యక్రమానికి రావాలని ఆహ్వానించగానే సీఎస్.గారు పిల్లలందరినీ కలవాలనే ఉద్దేశంతో కళాశాలకు రావడం జరిగిందన్నారు. జిల్లాలోనే అత్యధిక విద్యార్థిని, విద్యార్థులు ఈ కళాశాలలో ఉన్నారని కలెక్టర్ సీ ఎస్ కు తెలిపారు.. మధ్యాహ్న భోజన పథకం ఇప్పటి వరకు పాఠశాలలలో మాత్రమే ఉండేదన్నారు.. కానీ ఈ రోజు నుండి రాష్ట్రంలోని అన్ని జూనియర్ కళాశాలలలో ఈ పథకం అమలు అయ్యేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని కలెక్టర్ తెలిపారు..జిల్లాలో ఈ పథకం సమర్థవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.



### విద్యార్థులతో సహపంక్తి భోజనం

మధ్యాహ్న భోజన పథకం' కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసారు.. సీ ఎస్ తో పాటు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి విద్యార్థిని , విద్యార్థులతో కలిసి స్వీట్ పొంగల్, అన్నం, పప్పుచారు తో కూడిన భోజనాన్ని స్వీకరించారు..

సీ ఎస్ భోజనం చేసిన అనంతరం అక్కడే ఉన్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎమ్ పిసి చదువుతున్న విద్యార్థిని అఖిల తో, ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం సిఈసి చదువుతున్న నైసి ల ఎదురుగా కూర్చుని వారితో సంభాషించారు.. భోజనం ఎలా ఉంది? రుచికరంగా ఉందా? ఎలా చదువుతున్నారు? భవిష్యత్తు లో ఏమి అవ్వాలనుకుంటున్నారు.. లక్ష్యాలు ఏంటి? ఉపాధ్యాయులు ఏ విధంగా పాఠాలను బోధిస్తున్నారు?కళాశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.. మీ తల్లిదండ్రులు చాలా కష్టపడి చదివిస్తున్నారని, తల్లితండ్రుల పేరు నిలబెట్టే విధంగా, బాగా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, కేవలం లక్ష్యాలు మాత్రమే పెట్టుకోకుండా వాటిని సాధించేందుకు కష్టపడి చదవాలని ఈ సందర్భంగా సీ ఎస్ విద్యార్థులకు సూచించారు...

కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్, డిఎస్పీ మహబూబ్ బాషా, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కల్లూరు తహశీల్దార్ ఆంజనేయులు, కర్నూలు అర్బన్ తహశీల్దార్ వెంకటలక్ష్మి, డివిఈఓ వై.పరమేశ్వర రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సరళ దేవి, ఒకేషనల్ కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపల్ నాగస్వామి, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దేవనకొండలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించిన ఎం.పి బస్తిపాటి నాగరాజు

### ...విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎం.పి.







కర్నూలు ప్రతినిధి జనవరి 4. (రిపబ్లిక్ న్యూస్): రానున్న రోజుల్లో విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు. ఆలూరు నియోజకవర్గంలోని దేవనకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన ఎం.పి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2019 కి ముందు ఉన్న టీడీపీ ప్రభుత్వం హయాంలో జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేసేదని , అయితే ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం పథకాన్ని రద్దు చేసిందన్నారు.. మధ్యాహ్న భోజనం పథకం రద్దు చేయడంతో విద్యార్థుల డ్రాప్ అవుట్స్ పెరిగి పిల్లలు చదువులకు దూరమయ్యారని మండిపడ్డారు.. డ్రాప్ అవుట్స్ ను నివారించేందుకు మళ్ళీ ఈ పథకాన్ని తీసుకురావడం జరిగిందన్నారు... ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు బాగా చదుకోవాలన్న ఎం.పి నాగరాజు..జిల్లాలో విద్యాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఆలూరు జనసేన ఇంచార్జి వెంకప్ప, ఎం.ఆర్.ఓ లోకేష్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ వేణు గోపాలాచారి , దేవనకొండ మండల టీడీపీ,జనసేన , బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## రెవెన్యూ సదస్సుకు ఐదు వినతులు



వినతి పత్రం స్వీకరిస్తున్న తహసిల్దార్ పద్మావతి

**బండి ఆత్మకూరు, జనవరి 4, (రిపబ్లిక్ న్యూస్):-** బండి ఆత్మకూరు మండలంలో రెవెన్యూ సదస్సులు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం మండలంలోని ఏ.కోడూరులో తహసిల్దార్ పద్మావతి ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రీ సర్వేలో తలెత్తిన భూ సమస్యల పరిష్కారం కోసం సదస్సులు నిర్వహించినట్లు తహసిల్దార్ తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే వినతి పత్రం రూపంలో సమస్యలను తెలియజేయాలని ఆమె సూచించారు. దీంతో రైతులు వివిధ సమస్యలతో కూడిన ఐదు వినతి పత్రాలని అందించినట్లు తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మన్నే జ్ఞానభరణం, మండల సర్వేయర్ పర్వీన్, వీఆర్వోలు నాగేశ్వరరావు, ఆదిశేషయ్య, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్ వ్యవస్థను కొనసాగించాలి

## కూటమి ప్రభుత్వం10 వాలంటీర్ కు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి







**కర్నూలు ప్రతినిధి జనవరి 4 (రిపబ్లిక్ న్యూస్):** కూటమి ప్రభుత్వం వాలంటీర్స్ ఇచ్చిన హామీ ప్రకారం వాలంటీర్ వ్యవస్థను కొనసాగించి వారి పెండింగ్ జీతాలు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ వాలంటరీ అసోసియేషన్ (ఏఐవైఎఫ్ అనుబంధం) రాష్ట్ర సమితి పిలుపుమేరకు కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు వాలంటీర్స్ తో కలిసి ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో బిక్షటన నిర్వహించి వచ్చిన డబ్బులను సీఎం రిలీఫ్ ఫండ్ కు పంపించి అనంతరం వెనకకు నడుస్తూ నిరసన తెలియజేశారు .ఈ కార్యక్రమానికి వాలంటీర్స్ అసోసియేషన్ నాయకులు కుమార్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు వాలంటీర్స్ నూర్ అహ్మద్, విజయ్ కుమారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వం చెప్పిన ప్రతి పని చెయ్యడమే కాకుండా కరోనా సమయంలో కూడా ప్రాణాలకు తెగించి రాష్ట్ర ప్రజలకు సేవలందించారని అలాంటి వాలంటీర్స్ ని ఒక పార్టీకి అంటగట్టడం సరికాదన్నారు రాష్ట్రంలోని మంత్రులు అవగాహన లేకుండా మాట్లాడుతూ వాలంటీర్స్ వ్యవస్థలో లేరని జీవోలు లేవని అవాక్కులు చేవాక్కులు పేలుతున్నారు అయితే వ్యవస్థలో లేకపోతే విపత్కర పరిస్థితుల్లో వాలంటీర్స్ తో ఏ విధంగా పని చేయించారని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యే పదవులు మంత్రి పదవులు అనుభవించిన రాజకీయ నాయకులను టిడిపి జనసేన పార్టీలో చేర్చుకుంటూ వారిని పొగుడుతున్నారని అయితే ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉన్న వాలంటరీలను మాత్రం వైసిపికి అంటగట్టడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు వాలంటరీ వ్యవస్థ పట్ల నిర్లక్ష్యం విడనాడి వాలంటీర్లను కొనసాగించడంతోపాటు వారికి పెండింగ్ జీతాలను చెల్లించాలని గౌరవ వేతనం 10 వేలు రూపాయలకు పెంచాలని వారు డిమాండ్ చేశారు గత ఏడు నెలలుగా వాలంటీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా 2, లక్షల 60 వేల మంది వాలంటీర్స్ కుటుంబ సభ్యులు ఐదేళ్లపాటు వారు సేవలందించిన ప్రజలను కలుపుకొని ఈ రాష్ట్ర ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర నాయకులు కృష్ణ, చంటి, అఖిల్ , వాలంటీర్స్ రామాంజినేయులు, రాజశేఖర్, రవి, విజయ్, శివ, మనోజ్, అశోక్, గౌసియా,మమతా రాణి, గోవిందమ్మా, గౌతమి, మినకుమారి, రెస్మా, తార, సురేఖ, సోమేశ్వరి,రాణి,ప్రభావతి, సువర్ణ, ప్రభాకర్, రాము తదితరులు పాల్గొన్నారు

## వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు

### నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు

కర్నూల్ ప్రతినిధి జనవరి 04-(రిపబ్లిక్ న్యూస్):నగర ప్రజలకు రానున్న వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగానే పకడ్బందీ చర్యలు తీసుకోవాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. శనివారం మునగాలపాడులోని తాగునీటి సరఫరా (పంపింగ్ స్టేషన్) కేంద్రాన్ని కమిషనర్



పరిశీలించారు. వేసవి కాలంలో తాగినీటి ఎద్దడి ఏర్పడకుండా,



అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని పేర్కొన్నారు. నిరుపయోగంగా ఉన్న



మోటార్లను వెంటనే మరమ్మతులు చేపట్టి, అవసరమైన కొత్త యంత్రాలు, ఇతర మెట్రియల్ ఆవశ్యకత ముందుగానే గుర్తించాలని సూచించారు. కార్యక్రమంలో డిఈఈ నరేష్, ఏఈ ప్రవీణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# 5 వ రోజు మహిళా పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల దేహధారుఢ్య పరీక్షలు

**కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 173 మంది మహిళా అభ్యర్థులు ఎంపిక.**





కర్నూలు ప్రతినిధి జనవరి 4. (రిపబ్లిక్ న్యూస్): పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా కు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన మహిళా అభ్యర్థులకు కర్నూలు %ూాూాూా% రెండవ బెటాలియన్ లో 5 వ రోజు దేహదారుఢ్య పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ దేహదారుఢ్య సామర్థ్య పరీక్షలను కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ రోజు 739 మంది అభ్యర్థులను పిలిచారు. 327 మంది అభ్యర్థులు బయోమెట్రిక్ కు హాజరయ్యారు. వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత ఎత్తు, బరువు వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు. అనంతరం వీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు. 1600 మీటర్ల పరుగు పరీక్షలో 223 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. 100 మీటర్ల పరుగు పరీక్షలో 43 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.

లాంగ్ జంప్ లో 172 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 5 వ రోజు 173 మంది మహిళా అభ్యర్థులు అర్హత సాధించారు. ఏదైనా సమస్యల పై , ఇతర కారణాలతో అప్పీలు చేసుకున్న అభ్యర్థులు జనవరి 28 వ తేదీన హాజరు కాగలరని జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్ ఐపియస్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు హోంగార్డు కమాండెంట్ సదరన్ రీజియన్ మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, డిఎస్పీలు, సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, డిపిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.







# డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన టీడీపీ నాయకులు

**కర్నూలు ప్రతినిధి జనవరి 4. (రిపబ్లిక్ న్యూస్):**





రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు చంద్రబాబు నాయుడు మరియు విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఈ రోజు మధ్యాహ్న భోజన పథకాన్ని అన్ని జిల్లాలోని కళాశాలలో ప్రారంబించడం జరిగిందని, ఇందులో భాగంగా కర్నూలు నగరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని కుడా చైర్మన్, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, యం.యల్.సి బీ.టి.నాయుడు మరియు విద్యా సంస్థల అధినేత డాక్టర్ కె.విసుబ్బారెడ్డి ప్రారంభించారు. ఈ సంధర్భంగా విద్యార్థులతో కలిసి వారు భోజనం చేయడం జరిగింది. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గతంలో ఎంతో మంది ఆకలి తీర్చి చరిత్రలో నిలిచిపోయినటువంటి శ్రీమతి డొక్కా సీతమ్మ పేరున ఈ భోజన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు అమలు లోకి తీసుకొని వచ్చిందని, దీనితో ఎంతోమంది గ్రామీణ ప్రాంతాల నుంచి కళాశాలకు వచ్చే విద్యార్థులు తమ ఆకలిని తీర్చుకొనే సదావకాశాన్ని ప్రభుత్వం కళాశాలలోనే కల్పించడం శుభ పరిణామమని ప్రతి ఒక విద్యార్థి కూడా ఉన్నత స్థాయికి చేరుకోవడానికి విద్యసభ్యసించి ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

# క్రీడాకారులు స్నేహభావంతో మెలగాలి

**- మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, రాష్ట్ర ఒలంపిక్స్ సంఘం అధ్యక్షుడు పురుషోత్తం**





కర్నూలు ప్రతినిధి జనవరి 4. (రిపబ్లిక్ న్యూస్): క్రీడాకారులు అంకితభావంతో పోటీల్లో పాల్గొంటేనే విజేతలుగా నిలుస్తారని మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, రాష్ట్ర ఒలంపిక్స్ సంఘం అధ్యక్షుడు పురుషోత్తం లు అన్నారు. శనివారం దినదేవరపాడు సమీపంలోని కేఈ నివాసంలో 50వ రాష్ట్రస్థాయి జూనియర్ బాలబాలికల కబడ్డీ రెండవ రోజు పోటీలను వారు ముఖ్య అతిథిలుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ మాట్లాడుతూ తనకి సంవత్సరాలుగా రాష్ట్రంలో కబడ్డీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నానని అన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటమిలను సమానంగా తీసుకొని పోటీల్లో రాణించాలన్నారు. అనంతరం రాష్ట్ర ఒలంపిక్ సంఘం అధ్యక్షులు పురుషోత్తం మాట్లాడుతూ మూడు రోజులపాటు జరిగే ఫిదా స్ఫూర్తిని ప్రదర్శించి విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. కబడ్డీ అభివృద్ధి కోసం కేఈ ప్రభాకర్ నిరంతరం కృషి చేయడం ప్రశ్నించేదగ్గ విషయం అన్నారు. లైట్ వెల్తురులో పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు, కర్నూలు జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు కేఈ జగదీష్ కుమార్, శ్రీనివాసులు, రాష్ట్ర కబడ్డీ సంఘం కార్యదర్శి కుమారి పద్మజ బాల, రాష్ట్ర జూడో సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీధర్, రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టి, జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్ష కార్యదర్శులు మల్లికార్జున రెడ్డి, శుభకర్ , రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మైనారిటీస్ జూనియర్ కళాశాలనందు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం



కర్నూల్ ప్రతినిధి జనవరి 4. (రిపబ్లిక్ న్యూస్) : నేడు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైనారిటీస్ నందు డొక్కా సీతమ్మ మధ్యాహ్నభోజన పథకం కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు ప్రారంభించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులకు పథకాన్ని అమలు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పడగానే ఈ విద్యా సంవత్సరం ప్రారంభం లో ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు మరియు బ్యాగ్ ఇవ్వడం జరిగిందని ఇప్పుడు మధ్యాహ్న భోజనం అందించడం ద్వారా విద్యార్థులకు మంచి పోషకాహారం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా కళాశాలకు హాజరు శాతం పెరిగి మంచి ఫలితాలు రావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.

కర్నూలు జిల్లా మైనారిటీస్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి సయ్యదా సబిహా పర్వీన్ గారు మాట్లాడుతూ మైనారిటీ విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని పేర్కొన్నారు. కర్నూలు అర్బన్ మండల విద్యాధికారి ప్రభావతమ్మ మాట్లాడుతూ ఇంటర్ చదువుతున్న పేద విద్యార్థులకు మధ్యాహ్నం భోజన పథకం ఒక వరమని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ శ్రీ మౌలానా ముస్తాక్ అహ్మద్ బాషా మాట్లాడుతూ విద్యారంగాన్ని భారత దేశం లో అన్ని రాష్ట్రాల కంటే ముందు వుండే విధంగా కృషి చేస్తున్న మానవ వనరులు ఐ టి శాఖా మంత్రి వర్యులు శ్రీ నారా లోకేష్ గారికి రాష్ట్రం లోని విద్యార్థులందరూ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్రీరామ్ మాట్లాడుతూ ఉచిత టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, బ్యాగ్ మరియు మధ్యాహ్న భోజనం ఇస్తున్నందున ప్రతి విద్యార్థి కళాశాలకు ప్రతి రోజు హాజరు కావాలని సూచించారు. తద్వారా కళాశాలకు మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. రాబోవు విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో JEE, NEETఉచిత శిక్షణ మరియు రికార్డులు అందించనున్నారు. ఇంటర్ విద్య లో వినూత్న మార్పులకు నాంది పలుకుతున్న విద్యా శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులు మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం అందించడం వలన చదువు పై శ్రద్ధ పెట్టడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కూలి పనులకు వెళ్లే తల్లితండ్రులు విద్యార్థులకు లంచ్ బాక్స్ ప్రిపేర్ చేయవలసిన అవసరముండదని తెలిపారు. దీని వలన డ్రాప్ అవుట్ శాతం తక్కువ అవుతుందని తెలిపారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యత అవగాహన





కర్నూలు ప్రతినిధి జనవరి 04. (రిపబ్లిక్ న్యూస్): కర్నూలు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బండిమెట్ట పరిధిలోని మొగల్పుర 6 వ సచివాలయం నందు వ్యాధినిరోధక టీకాల ప్రాముఖ్యత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా డెమో శ్రీనివాసులు మాట్లాడుతూ గర్భవతులు, 5సం%××% లోపు పిల్లలకు సమయాను సారంగా ఇవ్వవలసిన టీకాలను మాతా శిశు సంరక్షణ కార్డు నందు సూచించిన తేది ప్రకారం క్రమం తప్పక ఇప్పించాలని తల్లులకు తెలియచేసారు. ఏ టీకా వేస్తున్నాము ఆ టీకా ఏ జబ్బు రాకుండా నివారిస్తుంది అని తల్లులకు ఆశా మరియు ఆరోగ్య కార్యకర్తలు అవగాహన కల్పించాలని తెలియచేసారు. పిల్లలకు ఆరునెలలవరకు తల్లి పాలు మాత్రమే పట్టించి ఏడవ నేల నుండి అనుబంధ ఆహారం తినిపించాలని తెలియచేసారు. వాతావరణం లో మార్పులవల్ల చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున పిల్లలకు న్యుమోనియా నుండి రక్షణ కొరకు వెచ్చగా ఉండేటట్లు దుస్తులు వేయాలని , పిల్లలకు ఏదేని అనారోగ్య లక్షణాలు కనపడిన వెంటనే ఆరోగ్యకర్త లేదా డాక్టర్ గారి దగ్గరికి వెళ్లి చికిత్స చేయించుకోవాలని తెలియచేసారు. కార్యక్రమం లో డిప్యూటీ డెమో చంద్రశేఖర్ రెడ్డి , ఆరోగ్య విద్యా భోదకురాలు పద్మావతి , ఆరోగ్య కార్యకర్తలు నాగరాణి, వెంకటలక్ష్మి , ఆశా కార్యకర్తలు సవిత , రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు .

# జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభం

**బండి ఆత్మకూరు, జనవరి 4, (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధికారులు లాంఛనంగా ప్రారంభించారు. శనివారం మండల విద్యాశాఖ అధికారీ యశోద కళాశాల ప్రిన్సిపల్ వెంకట నారాయణతో కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా వారు కళాశాలలోని విద్యార్థులకు అధ్యాపక సిబ్బందితో కలిసి భోజనాలు వడ్డించారు. అంతకు ముందుగానే విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని వారు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది గీత వాణి, శ్యామల కుమారి, రామ సుబ్బా రెడ్డి, రఘు నాథ్ రెడ్డి, నజీరుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



**విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం**

# మహానందీశ్వర స్వామికి వెండి చెంబు విరాళం



మహానంది,జనవరి 4, (రిపబ్లిక్ న్యూస్): హైదరాబాద్‌కు చెందిన సూర్య ప్రకాశ్, ఉమా శంకర్ శనివారం మహానందీశ్వర స్వామి వారికి 400 గ్రాముల వెండి చెంబు అందించారు. స్థానిక దేవస్థానం కార్యాలయానికి చేరుకుని ఆలయ ఏఈఓ ఎరమల మధును కలిసి వెండి చెంబు విరాళంగా అందించారు. విరాళం అందించిన దాతలకు ఆలయ అధికారులు శ్రీ కామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామి వారి ప్రసాదాలు అందించి స్వామి వారి శేష వస్త్రాలతో సన్మానించారు.

# పిడిఎఫ్ రైస్ అక్రమ వ్యాపారులపై పిడి ఫ్యాక్టరీ నమోదు చేయండి.

**సీ ఎస్ తో స్టేట్ సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్స్.**

కర్నూలు, 4 జనవరి, రిపబ్లిక్ న్యూస్ :: ఉమ్మడి కర్నూలు జిల్లాలలో జరుగుతున్న రేషన్ మాఫియా ఆగడాలపై, పేదలకు అందించే రేషన్ బియ్యం పక్కదారి పడుతున్న విషయమై రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్లు కొంకతి లక్ష్మీనారాయణ , మహేష్ నాయుడు లు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ కే. విజయానంద్ ని కలిసి రేషన్ మాఫియా పై ఉక్కు పాదం మోపాలని ఎటువంటి పరిస్థితుల్లోనైనా సరే ఈ మాఫియాను అరికట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది కాబట్టి దీనిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని , చెక్ పోస్ట్ లలో నిఘా తీవ్రం చెయ్యాలని జిల్లా అధికారులను ఆదేశించాలని కోరారు. ఎవరైనా రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టించిన వారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.



# ప్రభుత్వ సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలి

మహానంది, జనవరి 4,(రిపబ్లిక్ న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సర్వేలను నిర్దేశించిన లక్ష్యం మేరకు త్వరితగతిన పూర్తి చేయాలని జడ్పీ సీఈవో నాసరరెడ్డి ఆదేశించారు. మహానందిలోని సచివాలయాన్ని తనిఖీ చేసిన అనంతరం తిమ్మాపురంలోని మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. ఎంపీడీవో మహబూబ్ దౌలా, ఈవోఆర్డీ నాగేంద్ర, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సర్వేలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంఎస్ఎంఈ, హౌస్ హెూల్డ్ జియో క్యాప్చర్, ఎన్ పీ సీ ఐ, పీఏసీఎస్ సర్వేల అమలులో నిర్లక్ష్యం వద్దని, ప్రభుత్వం ఇచ్చిన గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఓలు జితేంద్ర, రామ్ గోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.



# సినీ పరిశ్రమకు రాజకీయ రంగులొద్దు

## : గేమ్ చేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పవన్ కళ్యాణ్

రాజమండ్రి

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాజమండ్రిలో ఏర్పాటు చేసిన గేమ్ చేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్ కు చీఫ్ గెస్ట్ గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ... "గేమ్ చేంజర్ ఈవెంట్‌కు వచ్చిన ప్రతీ ఒక్కరికీ నమస్కారాలు. ఈవెంట్‌ను వీక్షిస్తున్న ప్రతీ ఒక్కరికీ నమస్కారాలు. అలానే పవన్ కళ్యాణ్ అభిమానులకు కూడా నమస్కారాలు (నవ్వుతూ). శంకర్ గారు చేసిన జెంటిల్మన్ సినిమాను చెన్నైలో చూశాను. ప్రేమికుడు సినిమాకు అమ్మమ్మతో వెళ్లాను. సామాజిక సందేశాన్ని అందిస్తూ శంకర్ గారు సినిమాలు తీస్తుంటారు. ఈ రోజు రాజమౌళి గారు, రామ్ చరణ్ గారు, ఎన్టీఆర్ గారు గ్లోబల్ స్థాయికి వెళ్లారు. దానికి కొంత మంది సౌత్ దర్శకులు కారణం. అందులో శంకర్ గారు ఒకరు. తమిళంలో శంకర్ గారు సినిమాలు తీసి తెలుగు వారిని మెప్పించారు. ఆయన తెలుగులో సినిమా చేస్తే బాగుంటుందని ఎప్పటి నుంచో అనుకున్నాను.

ఇక దిల్ రాజు గారు నా తొలిప్రేమ సినిమాను డిస్ట్రిబ్యూట్ చేశారు. నేను బాగా కష్టాల్లో ఉన్నప్పుడు వకీల్ సాబ్ సినిమా ఇచ్చారు దిల్ రాజు. ఆయన ఇచ్చిన డబ్బులే జనసేనకు ఇంధనంగా మారింది.

రామ్ చరణ్ రంగస్థలం సినిమాకు అవార్డు వస్తుందని అనుకున్నాను. గోదారి తీర ప్రాంతాల్లో జీవించకపోయినా.. అద్భుతంగా నటించాడు. తండ్రి మెగాస్టార్ అయితే కొడుకు గ్లోబల్ స్టార్ అవుతాడు. సంకల్ప బలం, పట్టుదల, కార్యదక్షత ఉంటే.. అందరూ మెగాస్టార్ చిరంజీవిలా ఎదగొచ్చు. ఆయన అంతలా ఎదగబట్టే నేను ఈ రోజు ఇలా ఈ స్థాయిలో ఉన్నాను. మా అన్నయ్య చిరంజీవి షూటింగ్‌లు చేసి ఇంటికి అలిసిపోయి వచ్చేవారు. ఆ టైంలో ఖాళీగా ఉండే నేను.. ఆయన షూస్, సాక్సులు తీసి కాళ్లు తుడిచేవాడిని. ఈ హీరో సినిమా పోవాలని మా జీవితంలో ఎప్పుడూ అనుకోలేదు. సర్వేజనా సుఖినోభవంతు అని మా తండ్రి గారు మాకు నేర్పించారు. అందరూ బాగుండాలని మేం కోరుకుంటాం. రామ్ చరణ్ హార్స్ రైడింగ్ చూస్తే నాకు అసూయగా అనిపిస్తుంది. నాకు హార్స్ రైడింగ్ రాదు. కానీ గబ్బర్ సింగ్ టైంలో హార్స్ రైడింగ్ పెట్టారు. నాకు హార్స్ రైడింగ్ రాదు అని గుర్రం దగ్గరకు వెళ్లి చెప్పా. దానికి క్యారెట్ పెట్టాను. అది నన్ను సురక్షితంగా తీసుకెళ్లింది. కానీ రామ్ చరణ్ మాత్రం హార్స్ రైడింగ్‌లో శిక్షణ తీసుకున్నాడు. ఈ గేమ్ చేంజర్ ట్రైలర్ చూశాను. నాకు చాలా నచ్చింది. సామాజిక సందేశం ఇచ్చేలా ఉందనిపిస్తోంది.

ఈవెంట్‌కు వచ్చిన ప్రతీ ఒక్కరూ క్షేమంగా తిరిగి వెళ్లాలి. మీకు ఏమైనా అయితే నా గుండెకు గాయమైనట్టుగా ఉంటుంది. సినిమాను సినిమాలా చూడండి. టికెట్ రేట్లు డిమాండ్ అండ్ సప్లై మీద ఆధారపడి ఉంటుంది. తెలుగు సినిమా స్థాయి పెరిగింది. ప్రతీ టికెట్ మీద జీఎస్టీ ఉంటుంది. ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. సినిమా రంగానికి రాజకీయ రంగు పులమడం నాక్కూడా ఇష్టం ఉండదు. అన్ని ఇండస్ట్రీల వ్యక్తులు కలిసి సినిమాల్ని చేస్తున్నారు. హాలీవుడ్‌ని అనుకరించడం కాకుండా మన మూలాల్ని పైకి తెచ్చేలా కథల్ని తీసుకురావాలి. స్వర్గీయ ఎన్టీరామారావు ఎప్పుడూ కూడా ఎవ్వరి మీద వివక్షను చూపించలేదు. చంద్రబాబు గారు సైతం ఎప్పుడూ తెలుగు చిత్ర సీమ అభివృద్ధికి దోహద పడుతూనే ఉన్నారు.



# నాకు మీ సపోర్టు కావాలి

## : అగ్ర నిర్మాత నాగవంశీ



టాలీవుడ్ అగ్ర నిర్మాత నాగవంశీ అభిమానులను ఉద్దేశించి ఆసక్తికర పోస్ట్ పెట్టాడు. ఇది మన అందరి సినిమా. నాకు మీ అందరి సపోర్ట్ చాలా అవసరం ఎక్స్ వేదికగా అభిమానులను రిక్వెస్ట్ చేస్తున్నాడు. వివరాల్లోకి వెళితే.. ఆయన నిర్మాణంలో వస్తున్న తాజా చిత్రం డాకు మహారాజ్ . నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. వాల్తేరు వీరయ్యతో 2023లో బ్లాక్ బస్టర్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అయితే ఈ సినిమా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రబృందం. ఇదిలావుంటే ఈ సినిమాలోని దబిడి దిబిడి సాంగ్‌పై నెట్టింటా ట్రోల్స్ వస్తున్న విషయం తెలిసిందే. దీంతో మూవీపై కూడా నెగిటివ్ ట్రెండ్ చేస్తున్నారు నెటిజన్లు. మరోవైపు ఎన్టీఆర్ ఫ్యాన్స్ కూడా ఈ సినిమాపై ఆసక్తి చూపించట్లేదు. ఇప్పటికే నందమూరి ఫ్యామిలీలో ఉన్న గొడవలతో బాలకృష్ణ, తారక్ దూరంగా ఉంటూ వస్తున్నారు. రీసెంట్‌గా దేవర సినిమా అప్పుడు కూడా బాలకృష్ణ ఎటువంటి రెస్పాన్స్ ఇవ్వకపోవడంతో ఈ వివాదం మరింత ముదిరింది. దీంతో బాలకృష్ణ డాకు మాహరాజ్‌ని టార్గెట్ చేస్తున్నారు తారక్ ఫ్యాన్స్. అయితే ఈ వివాదం ముదురుతున్న నేపథ్యంలో మూవీకి సంబంధించి ఆసక్తికర పోస్ట్ పెట్టాడు నిర్మాత నాగ వంశీ. ఇది మన అందరి సినిమా. నాకు మీ అందరి సపోర్ట్ చాలా అవసరం. అందరం ప్రశాంతంగా ఉండి మన సినిమా అతి పెద్ద బ్లాక్ బస్టర్ సక్సెస్ అవ్వటానికి ప్రయత్నిద్దాం. ప్రేమతో మీ నాగవంశీ అంటూ రాసుకోచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన ట్విట్ వైరల్‌గా మారింది.

# బ్రిటీష్ అవార్డులకు భారతీయ సినిమా




భారతీయ దర్శకురాలు పాయల్ కపాడియా దర్శకత్వంలో వచ్చిన 'ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్' చిత్రం ఇప్పటికే పలు అంతర్జాతీయ ఫిలిం ఫెస్టవల్స్‌లో సత్తాచాటిన విషయం తెలిసిందే. ఇప్పటికే కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌తో పాటు గోల్డెన్ గ్లోబ్స్ పురస్కారాలకు నామినేట్ అయిన ఈ చిత్రం తాజాగా బాఫ్టా (బ్రిటిష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్) అవార్డులలో కూడా సత్తా చాటింది. బాఫ్టా 2025లో ఉత్తమ దర్శకుడి విభాగంతో పాటు బెస్ట్ ఒరిజినల్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ ఫిల్మ్ నాట్ ఇన్ ఇంగ్లీష్ విభాగాల్లో ఈ చిత్రం నామినేట్ అయ్యింది. ఈ విషయాన్ని బాఫ్టా అధికారికంగా ప్రకటించింది. విజేతల జాబితాను ఈ నెల 15న వెల్లడించనున్నారు అకాడమీ నిర్వహాకులు. ముంబయి నర్సింగ్ హెూమ్‌లో పనిచేసే కేరళకు చెందిన ఇద్దరు నర్సుల కథ ఆధారంగా వచ్చిన ఈ చిత్రం గతేడాది జరిగిన ప్రతిష్ఠాత్మక 77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిష్టాత్మక గ్రాండ్ ప్రిక్స్ అవార్డును గెలుచుకుంది. మరోవైపు ఈ సినిమాను చూసిన అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ప్రశంసలు కురిపించాడు. మరోవైపు ఈ చిత్రం డిస్నీ ం హాట్ స్టార్ వేదికగా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది.

# ఆ క్యారెక్టర్‌లో జీవించాలన్నది నా డ్రీమ్

## : మీనాక్షి చౌదరి



'పోలీస్ క్యారెక్టర్‌లో నటించాలన్నది నా డ్రీమ్. ఎప్పటి నుంచో అవకాశం కోసం ఎదురుచూస్తున్నా. కెరీర్ ఆరంభంలోనే ఇలాంటి పాత్ర లభించడం ఆనందంగా ఉంది' అని చెప్పింది మీనాక్షి చౌదరి. అనతికాలంలోనే తెలుగు అగ్ర కథానాయికల్లో ఒకరిగా గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ నటించిన తాజా చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. వెంకటేష్ కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో దిల్ రాజు నిర్మించిన ఈ సినిమా ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకొస్తున్నది. ఈ సందర్భంగా శుక్రవారం మీనాక్షి చౌదరి పాత్రికేయులతో మాట్లాడింది. తాను ఇప్పటివరకు కామెడీ జోనర్ సినిమా చేయలేదని, తొలిసారి ఈ తరహా పాత్రలో నటించడం కొత్త అనుభూతినిచ్చిందని తెలిపింది. ఇందులో తాను యాక్షన్ సీక్వెన్స్ కూడా చేశానని, ఆ ఎపిసోడ్స్‌ను ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తారని చెప్పింది. 'పోలీస్ పాత్ర కోసం ఎలాంటి రిఫరెన్స్ తీసుకోలేదు. మా నాన్న ఆర్మీ ఆఫీసర్ కాబట్టి వారి బాడీ లాంగ్వేజ్, మేనరిజమ్స్ మీద అవగాహన ఉంది. నేను కూడా లేడీ పోలీసుల తాలూకు కొన్ని విషయాలను సేకరించాను' అని చెప్పింది. వెంకటేష్ వంటి సీనియర్ నటుడితో కలిసి నటించడం ఆనందంగా ఉందని, ఆయన ఎప్పుడూ ప్రశాంతగా కనిపిస్తారని, కామెడీ టైమింగ్ అద్భుతంగా ఉంటుందని మీనాక్షి చౌదరి పేర్కొంది. గత ఏడాది సంక్రాంతికి 'గుంటూరు కారం'తో ప్రేక్షకుల్ని పలకరించానని, ఈ ఏడాది 'సంక్రాంతికి వస్తున్నాం'లో భాగమయ్యానని, ఈ పండగ తనకు కలిసొచ్చిందని ఆనందం వ్యక్తం చేసింది. ప్రస్తుతం నవీన్ పొలిశెట్టితో ఓ సినిమా చేస్తున్నానని, మరో రెండు చిత్రాలను త్వరలో ప్రకటిస్తానని మీనాక్షి చౌదరి తెలిపింది.

# 'డాకు మహారాజ్' ట్రైలర్ రిలీజ్ టైం లాక్

నందమూరి బాలకృష్ణ హీరోగా బాబీ దర్శకత్వంలో రూపొందుతున్న డాకు మహారాజ్ సినిమా బాక్సాఫీస్ వద్ద సందడి చేయడానికి సిద్ధం అయ్యింది. సంక్రాంతి కానుకగా జనవరి 12వ తారీకున ప్రేక్షకుల ముందుకు రాబోతున్న డాకు మహారాజ్ సినిమా ట్రైలర్‌ను జనవరి 5వ తారీఖున ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. ప్రస్తుతం డల్లాస్ లో భారీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి మేకర్స్ ప్లాన్ చేశారు. ఇప్పటికే మేకర్స్ అంతా అక్కడ ల్యాండ్ అయ్యారు. మరి కాసేపట్లోనే సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ అక్కడ ప్రారంభం కాబోతుంది. అక్కడ ట్రైలర్‌ను విడుదల చేసి, ఇండియాలోనూ అదే సమయంలో ఆన్ లైన్ ద్వారా విడుదల చేయబోతున్నారు. అమెరికా కాలమానం ప్రకారం డిసెంబర్ 4వ తారీకు రాత్రి 9 గంటల సమయంలో ఈవెంట్‌లో ట్రైలర్‌ను లాంచ్ చేస్తారు. ఆ సమయంలో ఇండియాలో జనవరి 5వ తారీకు ఉదయం 8 గంటలు అవుతుంది. అందుకే అదే సమయంలో డాకు మహారాజ్ సినిమా ట్రైలర్‌ను జనవరి 5 ఉదయం 8 గంటల 39 నిమిషాలకు విడుదల చేయబోతున్నారు. అమెరికాలో విడుదల అయిన కొద్ది సమయం తర్వాత ఇండియాలో డాకు మహారాజ్ ట్రైలర్ ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ విషయాన్ని గురించి చిత్ర యూనిట్ సభ్యులు అధికారికంగా టైమ్, డేట్ ఇచ్చి పోస్టర్‌ను విడుదల చేయడం జరిగింది. సితార ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌లో రూపొందిన డాకు మహారాజ్ సినిమాతో బాబీ భారీ విజయాన్ని నందమూరి ఫ్యాన్స్‌కి ఇవ్వబోతున్నాడు. వాల్తేరు వీరయ్య వంటి భారీ విజయాన్ని మెగా ఫ్యాన్స్‌కి అందించిన దర్శకుడు బాబీ కచ్చితంగా నందమూరి ఫ్యాన్స్‌కి డాకు మహారాజ్ సినిమాతో అదే స్థాయి విజయాన్ని కట్టబెట్టే అవకాశాలు ఉన్నాయి.

ఈమధ్య కాలంలో బాబీ సినిమాలు మంచి విజయాలను సొంతం చేసుకుంటూ దూసుకుపోతున్నాయి. కనుక డాకు మహారాజ్ సినిమా ఫలితం విషయంలో ఆందోళన అస్సలు లేదు అంటూ ఫ్యాన్స్ కాన్ఫిడెన్స్‌తో ఉన్నారు. వసూళ్ల గురించి మా లెక్క అంతా అంటూ ఫ్యాన్స్ ధీమాతో కామెంట్స్ చేస్తున్నారు. ఈ సినిమాలో బాలకృష్ణకు జోడీగా ప్రగ్యా జైస్వాల్ హీరోయిన్‌గా నటించగా ఊర్వశి రౌతేలా కీలక పాత్రలో నటించింది. శ్రద్ధ శ్రీనాథ్ సినిమాలో నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతుందట. బాబీ డియోల్ ఈ సినిమాలో నటించడం ద్వారా బాలీవుడ్‌లోనూ ఈ సినిమా గురించి అంచనాలు పెరిగాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా బాబీ రూపొందించిన ఈ సినిమా బాక్సాఫీస్‌ను షేక్ చేస్తుంది అనే నమ్మకంను ప్రతి ఒక్కరూ వ్యక్తం చేస్తున్నారు. గేమ్ ఛేంజర్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలతో పోటీ తీవ్రంగా ఉన్నా కచ్చితంగా బాక్సాఫీస్ వద్ద మినిమం వసూళ్లను డాకు మహారాజ్ సినిమా వసూళ్లు సాధించే అవకాశాలు ఉన్నాయి.




printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com